రిక్తహస్తం!

- పాలమూరు గోస పట్టని మోదీ
- నేడు జిల్లాలో అంక్షల మధ్య ప్రధాని పర్యటన
- పీఆర్ఎల్ఐకి జాతీయ హోదాపై డిమాండ్ల వెల్లువ
- కృష్ణా జలాల్లో నీటివాటా తేల్చకుంటే ప్రజాగ్రహమే..
- రూ.13,500 కోట్ల పనులు.. జిల్లాకు ప్రయోజనం శూన్యం
- సాగు, తాగునీటి ఊసేలేదు.. ఆవాస్ యోజనపై ఆవాజే లేదు..
- ఎన్నికల వేళ బీజేపీ నేతల హడావిడి



మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : తెలంగాణలో ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ మహబూబ్‌నగర్ పర్యటన తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఆదివారం దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్ వేదికగా రూ.13,500 కోట్ల పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ పనుల్లో ఉమ్మడి జిల్లా ప్రజలకు ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలేవీ లేకపోవడం ఆరోపణలకు తావిస్తున్నది. కేవలం ఎన్నికల వేళ బీజేపీ నేతలు హడావిడి చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకొంటున్నారనే తప్పా ప్రజా ప్రయోజనాలు పట్టడం లేదని అంటున్నారు. ఈసారి మోదీ ఉమ్మడి జిల్లా కరువును శాశ్వతంగా పోగొట్టే పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇస్తామని ప్రకటించకపోతే ప్రజలే ఎన్నికల్లో బుద్ధి చెబుతారని మంత్రులు, ఎమ్మెల్యేలు హెచ్చరిస్తున్నారు. జీవనది కృష్ణమ్మ జిల్లాలో పారుతున్నా న్యాయంగా రావాల్సిన నీటి వాటా దక్కకుండా అన్యాయం చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. 2014, 2018 ఎన్నికల ముందు ఇదే విధంగా పాలమూరుకు వచ్చిన మోదీ జిల్లా ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం చేకూర్చే హామీలు ఇవ్వకపోవడంతో ఓటర్లు డిపాజిట్లు గల్లంతు చేశారు. ఈసారి కూడా ప్రధాని వస్తున్నారన్న మాటే తప్పా.. ఉమ్మడి జిల్లా ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం లేదనే విమర్శలు వస్తున్నాయి. బీజేపీ నేతలు మరోసారి రిక్తహస్తం చూపించే ప్రయత్నాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో గోసపడ్డ పాలమూరుకు సాగు, తాగునీళ్లు, పేద ప్రజలకు ప్రధాని ఆవాస్ యోజన, తెలంగాణ వచ్చాక పట్టణాభివృద్ధికి కావాల్సిన నిధులు సమకూర్చే ఏ పథకానికి మోదీ శంకుస్థాపలు, ప్రారంభోత్సవాలు చేయకపోవడంతో ప్రజలు మండిపడ్డున్నారు.

పేరు గొప్ప.. పనుల బిట్ట

ప్రధాని పేరు చెప్పుకొని పట్టణాల్లో బీజేపీ నేతలు హంగామా చేయడం తప్పా ఈ జిల్లాకు చేసింద్మేమీ లేదు. న్యాయంగా రావాల్సిన నీటి వాటా.. పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదాపై దమ్ముంటే ప్రకటనలు చేయించాలని గులాబీ పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రానికి, జిల్లాకు మోదీ చేస్తున్న మోసాన్ని మంత్రి కేటీఆర్ వనపర్తిలో తీవ్ర స్థాయిలో ఎండగట్టిన విషయం తెలిసిందే.. ఏ చిన్న అవకాశం దొరికినా తెలంగాణపై విషం చిమ్మే మోదీపై పాలమూరు గడ్డపై పాదంమోపే అర్హత లేదని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మండిపడ్డారు. ఈ రాష్ట్రంలో పండే ధాన్యాన్ని కొనలేని కేంద్రం అసమర్థతను బయటపెట్టడానికి మోదీ వస్తున్నారా? అని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రశ్నించారు. పాలమూరు వేదికగా జాతీయ హోదా..కృష్ణా జలాల్లో వాటా తేల్చకపోతే మోదీని.. ఆ పార్టీ భరతం పడుతామని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. కాగా ప్రధాని పర్యటనకు అనేక ఆంక్షలు విధించడంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడ్డున్నారు. కిలోమీటర్ల దూరంలో పార్కింగ్ సౌకర్యం కల్పించారు. అయితే సభకు రావాలని ఉమ్మడి జిల్లాలో బీజేపీ నేతలు చేస్తున్న తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నా వచ్చేందుకు జనం జంకుతున్నారు. ఏం చేశాడని మోదీ సభకు రావాలని కొందరైతే నిలదీస్తున్నారు.

ఎన్నికల స్టంట్..

ప్రధాని మోదీ పర్యటన ఎన్నికల స్టంట్‌గా మారింది. గతంలో వరుసగా రెండు అసెంబ్లీ ఎన్నికల సమయాలలో కూడా ఆయన పర్యటించారు. క రువు, వలసలతో అల్లాడిన పాలమూరు కు ఏ ఒక్క హామీ ఇవ్వలేదు. కేవలం ఇక్కడ ఎన్నికల టూరిస్టులాగా వచ్చిపోవడం తప్పా ఆయన వల్ల ఏమాత్రం ప్రయోజనం లేదనే విమర్శలు వస్తున్నాయి. భారీ హంగామాతో రావడం.. వెళ్లడం తప్పా ఈ జిల్లాకు ఒరగబెట్టిందేమీ అదని అన్ని పార్టీలు నిలదీస్తున్నాయి. బీజేపీ నేత లు కూడా మోదీ జపం చే స్తున్నా.. ఆ పార్టీ నేతలెవ్వరూ జిల్లా సమస్యలను ప్రస్తావించలేకపోతున్నారు. ఆయూ రామ్.. గయా రామ్.. అన్నట్లు మోదీ పర్యటన తయారైందని ఆపార్టీ నేతలే గుసగుసలాడుకున్నారు. కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో ఉండి ఈ జిల్లాకు ఏం తేలేకపోతున్నామని లోలోపల మదన పడుతున్నారట. స్వచ్ఛ భారత్ మురుగుదొడ్లు, ఉజ్జ్వల గ్యాస్ కొంతమందికే తప్పా ఏం ఇవ్వలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. చేసింది చెప్పుకోవడానికి ఒక్క పని కూడ తొమ్మిదిన్నర ఏండ్లలో చేయలేదని, నేడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగాలని బీజేపీ నేతలే అంటున్నారట. తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు అభివృద్ధిలో పోటీపడుతూ.. పాలమూరు జిల్లా రూపురేఖలనే మార్చేశారు.

'పాలమూరు'కు జాతీయ హోదా ప్రకటించాల్సిందే..

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ప్రకటించాలని ఉమ్మడి జిల్లా ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. వలసలు, ఆకలి చావులు, సాగునీరు లేక గోస పడ్డ నాటి జిల్లాకు కృష్ణానది జలాలను తరలించేందుకు ఉద్దేశించిన ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఎందుకు ఇవ్వరు మోదీ అంటూ ప్రశ్నిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో రాగానే ఇస్తామని ప్రకటించినా.. తర్వాత దాని ఊసే ఎత్తడం లేదు. అధికారంలో వచ్చి తొమ్మిదిన్నర ఏండ్లయినా జాతీయ హోదా ఇవ్వకుండా అడ్డుకుంటున్నారో ప్రజలకు వివరించాలని జిల్లాకు చెందిన మేధావులు ప్రశ్నిస్తున్నారు. కర్ణాటక ఎన్నికల ముందు అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చి.. పాలమూరుకు ఎందుకు ఇవ్వరని ఇక్కడి రైతులు నిలదీస్తున్నారు. గోస పడ్డ జిల్లాకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రత్యేక రా ష్ట్రం ఏర్పాటయ్యాక పాలమూరు ఇప్పుడిప్పుడే కుదుట ప డ్డుందని.. కేంద్రం ఆదుకోవాల్సిందిపోయి రాజకీయం చేయ డం ఏమిటని బీఆర్ఎస్ నేతలు నిలదీస్తున్నారు. జాతీయ హోదా ప్రకటించకపోతే వచ్చే ఎన్నికల్లో మోదీకి, బీజేపీకి తగిన బుద్ధి చెబుతామని ప్రజలు బహిరంగంగానే హెచ్చరిస్తున్నారు.

అన్ని పనులు వర్చువల్ విధానంలోనే..

- వరంగల్ నుంచి ఖమ్మం సెక్షన్‌లో నాలుగులైన్ల గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి నెంబర్ 163జీ.
- ఖమ్మం నుంచి విజయవాడ సెక్షన్‌లో నాలుగులైన్ల గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి నెంబర్ 163జీ.
- మ్యూల్డ్ ప్రొడక్ట్ పైప్‌లైన్ కృష్ణా పట్టం నుంచి హైదరాబాద్ వరకు.
- సూరర్యాపేట నుంచి ఖమ్మం వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి నెంబర్ 365బీబీ.
- నారాయణపేట జిల్లాలోని జక్లేర్ నుంచి కృష్ణ వరకు కొత్త రైల్వే లైన్.
- హైదరాబాద్ యూనివర్సిటీలో కొత్త భవనాలకు శంకుస్థాపన.
- హెచ్‌బీసీఎల్ హసన్ చెర్లపల్లి ఎల్‌పీజీ గ్యాస్ పైప్‌లైన్.
- కాచిగూడ-రాయిచూర్ నూతన రైల్ ప్రారంభం.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

- అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం
- 600మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక

ఉండవెల్లి, సెప్టెంబర్ 30 : బీఆర్ఎస్ ప్రభుత్వం ఆమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన 600మంది బీఆర్ఎస్‌లో చేరారని ఎమ్మెల్యే అబ్రహం పేర్కొన్నారు. మండలంలోని అలంపూర్ చౌరస్తా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అయిజ మున్సిపాలిటీలోని ఎస్సీ కాలనీకి చెందిన 500మంది మహిళలు, 100 మంది పురుషులు తలలివచ్చి ఎమ్మెల్యే అబ్రహం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు 15 గ్రామ పంచాయతీలకు రూ.75లక్షల ప్రొసీడింగ్ కాపీలను వడ్డేపల్లి ఎంపీపీ రజిత, సర్పంచులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అజయ్, ఆర్టీఎస్ మాజీ చైర్మన్ నీతారా మిరెడ్డి, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయం..

రాజోలి, సెప్టెంబర్ 30 : మండలంలోని తుంగభద్రా నది సుంకేసుల డ్యాంలో శనివారం ఎమ్మెల్యే అబ్రహం కన్జ్యూమర్ ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్పతో కలిసి 5.20లక్షల చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో జిడ్పీటీసీ సుగుణమ్మ, ఇడ్పీ కోఆప్షన్ సభ్యుడు నిసాక్, వైస్ ఎంపీపీ రేణుక, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు గోపాల్, మాజీ సర్పంచులు శ్రీరాంరెడ్డి, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అబ్రహం సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు

నాడు

ఉమ్మడి రాష్ట్రంలో పాలమూరు జిల్లా కేంద్రానికి సమీపంలోని దివిటిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఖాళీగా ఉన్న భూములు

నేడు

దివిటిపల్లి సమీపంలో ఐటీ పార్కు ఏర్పడింది. అమరరాజా బ్యాటలీ కంపెనీ రానున్నది. యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి. పాలమూరు ముడాగా మారనుండంతో ఇక్కడి భూముల ధరలకు రెక్కలొచ్చాయి.

నాడు

ఉమ్మడి పాలనలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రామయ్యబౌలిలో పెద్ద చెరువు కట్ట సమీపంలో కంప చెట్లతో దుర్గంధ భరితంగా ఉన్న పరిసరాలు. కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు



నేడు

స్వరాష్ట్రంలో ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీనివాస్‌గౌడ్ తర్వాత క్రీడా, పర్యాటక శాఖ మంత్రిగా ఉంటూ మినీ ట్యాంక్‌బండ్, మినీ శిల్పారామాన్ని నిర్మించారు. నాడు దుర్గంధంగా ఉన్న ప్రాంతం నేడు శుభ్రంగా మారింది.

నాడు

ఉమ్మడి రాష్ట్ర పాలనలో మహబూబ్ నగర్-జడ్చర్ల ప్రధాన రహదారిపై మయూరీ పార్కు సమీపంలో ఇరుకుగా. మలుపుగా.. గుంతల మయంగా ఉన్న డబుల్ రోడ్డు

నేడు

తెలంగాణలో మహబూబ్ నగర్-జడ్చర్ల ప్రధాన రోడ్డు హైవేగా మారింది. రోడ్డు సమీపంలోని మయూరీ పార్కు దేశంలోనే పెద్దదైన కేసీఆర్ ఎకో అర్బన్ పార్కుగా మారింది. సందర్శకుల తాకిడి పెరిగింది.

అభివృద్ధిని ఓర్వలేకే ఆరోపణలు

- కొల్లాపూర్ ఎమ్మెల్యే జీరం హర్షవర్ధన్‌రెడ్డి
- సింగోటం శ్రీవారి సముద్రంలో 8లక్షల చేప పిల్లలు విడుదల

సింగోటం శ్రీవారి సముద్రంలో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే జీరం హర్షవర్ధన్ రెడ్డి

కొల్లాపూర్ రూరల్, సెప్టెంబర్ 30 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో కొల్లాపూర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే జీరం హర్షవర్ధన్‌రెడ్డి విమర్శించారు. శనివారం కొల్లాపూర్ మండలంలోని సింగోటం శ్రీవారి సముద్రంలో ఎమ్మెల్యే మత్స్యసహకార సంఘం నాయకులతో కలిసి 8లక్షల చేపపిల్లలను వదిలారు. అంతకు ముందు శ్రీలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు పెద్దపీట వేస్తోందన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం నియోజకవర్గంలో రూ.70లక్షలను మంజూరు చేయించడం జరిగిందన్నారు. సింగోటం గ్రామానికి చెందిన పుట్ట కురుమూర్తి చేపలవేటకు వెళ్లి చనిపోగా, రూ.5లక్షల బీమా వచ్చిందన్నారు. నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నా కొందరు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.60కోట్లు తీసుకొచ్చామన్నారు. నియోజకవర్గంలో రూ.200 కోట్లకు పైగా ఇరిగేషన్, లిఫ్ట్‌ల కోసం ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లాలోపుకు సాగునీరు అందించే కార్యక్రమం కూడా త్వరలో చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పసుపుల బ్రాంచి కెనాల్ అభివృద్ధి కోసం రూ.50కోట్ల వరకు మంజూరు చేసినట్లు వెల్లడించాకు అంతేకాకుండా కొల్లాపూర్ టూరిజం అభివృద్ధి కోసం రూ.400లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. సోమశిల సిద్ధేశ్వరం వంతెన కోసం పడిన కష్టఫలితంగా ఇవాళ జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సోమశిల సిద్ధేశ్వరం వంతెన నిర్మాణంతో రెండు రాష్ట్రాల మధ్య రవాణా సౌకర్యం పెరిగి కొల్లాపూర్ అభివృద్ధి కేంద్రంగా ఉంటుందన్నారు. కొల్లాపూర్‌కు రెండు పాలిటెక్నిక్ కళాశాలలు వచ్చాయని, మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కొంత మంది చిల్లర రాజకీయం చేస్తున్నారని విమర్శించారు.

దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

- రాష్ట్ర ఏర్పాటు తర్వాతే అన్ని రంగాల్లో అభివృద్ధి
- దళితుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, సెప్టెంబర్ 30 : ఉమ్మడి రాష్ట్రంలో దళితులను ఓటు బ్యాంకుగానే వినియోగించుకున్నారే తప్పా వారి కోసం ఒక్క సంక్షేమ పథకం ప్రవేశ పెట్టలేదని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్‌లో దళితుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించగా, ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రాష్ట్రాన్ని ఎక్కువ కాలం కాంగ్రెస్ పాలించిందని, దళితులు కులవివక్షతకు గురైనా పట్టించుకోకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత దళితుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారికి చేయూతనిచ్చిందని తెలిపారు. దళితుల జీవితాలు బాగుపడాలనే సీఎం కేసీఆర్ దళితబంధు పథకం ప్రవేశపెట్టి చేయూతనిచ్చారని చెప్పారు. ఈ పథకం ద్వారా దళితులకు రూ.10లక్షలు ప్రభుత్వం అందజేయగా, వివిధ యూనిట్లు దళితులు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావడంతోపాటు పది మందికి పని కల్పిస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు దళిత సామాజికవర్గం అండగా నిలవాలని కోరారు. కులం పేరుతో కాంగ్రెస్ నాయకులు, మతం పేరుతో బీజేపీ నాయకులు ప్రజాంతంగా ఉన్న తెలంగాణలో అలజడి సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం రాష్ట్ర విని యోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి దళితుల జీవితాల్లో వెలుగులు నింపారని చెప్పారు. అంతకు ముందు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ సుబాన్, (గ్రంథాలయ చైర్మన్ రామన్‌గౌడ్, ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీలు ప్రభాకర్‌రెడ్డి, రాజశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ రామేశ్వరి, నాయకులు వెంకట్రాములు, సత్యారెడ్డి, రామకృష్ణ, చక్రాధర్‌రావు, చిన్నయ్య, రాముడు, సుందర్‌రాజు, మహేశ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావు పర్యటనకు ఏర్పాట్లు

- కల్వకుర్తి, ఆమనగల్లులో రూ.వంద కోట్ల అభివృద్ధి పనులు
- ఏర్పాట్లను పరిశీలించిన కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కల్వకుర్తి రూరల్, సెప్టెంబర్ 30 : ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు కల్వకుర్తి, ఆమనగల్లు పట్టణాల్లో ఆదివారం పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని 99సర్వే నెంబర్‌లో వంద పడకల దవాఖాన నిర్మాణ స్థలంలో బహిరంగసభకు సంబంధించి ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన సభా ప్రాంగణం, ఇతర ఏర్పాట్లు గురించి నాయకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. రూ.వంద కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, నూతన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఆమనగల్లు పట్టణంలో రూ.30కోట్ల అభివృద్ధి పనులు, కల్వకుర్తి పట్టణంలో రూ.70కోట్ల వ్యయంతో వంద పడకల దవాఖాన నిర్మాణ పనులు, ఇతర అభివృద్ధి పనులు సెగ్రిగేషన్ షెడ్డు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మిషన్ భగీరథ, డబుల్ బెడ్రూంల ఇండ్ల పట్టాల పంపిణీ, నూతనంగా నిర్మాణం పూర్తైన కో ఆపరేటివ్ సొసైటీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమాలను మంత్రి ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం వంద పడకల దవాఖాన నిర్మాణ స్థలం వద్ద బహిరంగ సభ నిర్వహిస్తునట్లు తెలిపారు. బహిరంగసభకు మంత్రి హరీశ్‌రావుతోపాటు వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్లు చెప్పారు. మంత్రి పర్యటన సందర్భంగా పోలీస్ బందోబస్తు గురించి పోలీసులతో మాట్లాడారు. బహిరంగసభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహెద్, ఏఎంసీ చైర్మన్ విజయ్‌గౌడ్, వైస్ ఎంపీపీ గోవర్ధన్, నాయకులు మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు మధు, వెంకటయ్య, రాంపర్వతాలు తదితరులు ఉన్నారు.

బహిరంగసభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

కొస్గి, సెప్టెంబర్ 30 : కొడంగల్ నియోజకవర్గం బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి చెందిందని, కొడంగల్, కొస్గి మున్సిపాలిటీలకు రూ.80కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం కొస్గి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేగా కొడంగల్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో తెలపాలన్నారు. చంద్రబాబుతో కలిసి బినామీ కంపెనీలు పెట్టి డబ్బులు సంపాదించాడు తప్పా ఈ ప్రాంత ప్రజలకు చేసింది శూన్యమన్నారు. పీసీసీ ప్రెసిడెంట్ అయ్యి ఎమ్మెల్యే టికెట్లను అమ్ముకుంటున్నాడని ఆరోపించారు. కొస్గి ప్రభుత్వ దవాఖానను ఈనెల 4వ తేదీన ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు చేతుత మీదుగా ప్రారంభోత్సవంతోపాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం నిర్వహించే బహిరంగ సభకు ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం అధికారులతో సమావేశమయ్యారు. రోడ్డు వైడెంగ్‌లో ఇండ్లు కోల్పోనయిన వారికి మంగళవారంలోగా పట్టాలను అందిస్తామన్నారు. అనంతరం కొస్గి ప్రభుత్వ దవాఖానను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్టేట్ ఈజీఎస్ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ శాసం రామకృష్ణ, నాయకులు రాజేశ్, బాలేష్, వెంకట్‌నర్సింహులు, హన్మంతరెడ్డి, ఓం ప్రకాశ్, వరప్రసాద్, జనార్దన్‌రెడ్డి, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

- హోం శాఖ మంత్రి మహమూద్‌అలీ
- పేట జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపనలు
- హాజరైన ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఎంపీ మన్నె

నారాయణపేట/రూరల్, సెప్టెంబర్ 30 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు హోం, జైళ్లశాఖ మంత్రి మహమూద్ అలీ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికు ముఖ్య అతిథులుగా హోంమంత్రితోపాటు ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇనాక్ హాజరయ్యారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో కేసీఆర్ కా తోఫా ఖవాతిన్ కా భరోసా పథకం ద్వారా మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హోమంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదన్నారు. షాదీ ముబారక్ పథకం ద్వారా ఆడబిడ్డల పెండ్లికి ఆర్థికసాయం అందజేస్తున్నామన్నారు. మైనార్టీ విద్యార్థులు విదేశాల్లో విద్యనభ్యసించేందుకు రూ.20లక్షలు అందజేస్తున్నామని చెప్పారు. సెక్రటరియేట్‌లో రూ.5కోట్లతో మసీదు నిర్మాణం చేపట్టామన్నారు. ఇమామ్, మౌజమ్‌లకు ప్రతినెలా వేతనాలు చెల్లిస్తున్నామన్నారు. కొత్త ఇమామ్, మౌజంలకు వేతనాలు మంజూరు చేస్తామన్నారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ మాట్లాడుతూ.. ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణలో సీఎం కేసీఆర్ చేపట్టారన్నారు. ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. గత పదేండ్లుగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదన్నారు. శాంతియుత వాతావరణంలో ప్రజలు జీవిస్తున్నట్లు చెప్పారు. ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. పేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిలిచిందన్నారు. అనంతరం మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామ శివారులో రూ.19.92లక్షలతో ఏర్పాటు చేసిన ఏకో పార్కును హోం మంత్రి మహమూద్ అలీ ప్రారంభించారు. అదేవిధంగా ఎకో పార్కులో పర్యావరణ విద్యామందిరానికి శంకుస్థాపన చేశారు. పట్టణంలోని కలాల్‌వాడీలో రూ.5లక్షలతో నిర్మించనున్న మైనార్టీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి, పడో వార్డులో రూ.25లక్షలతో బీబీ దర్గా స్మశానవాటిక ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమాల్లో జెడ్పీ వైస్‌పర్సన్ వనజాగౌడ్, మక్తల్ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, కలెక్టర్ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, మున్సిపల్ వైస్‌పర్సన్ అనసూయ పాల్గొన్నారు.

సఫారీ వాహనంలో వెళ్తున్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు

మాట్లాడుతున్న హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, చిత్రంలో ఎంపీ మన్నె, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి